Date: 04-01-2020
Venue: KLEF

# Mega Blood Donation Camp

KLEF-NSS Cell in Association with Vijayawada Government Hospital, Indian Red Cross Society and Lions Club is conducting a Mega Blood Donation Camp part of National Voluntary Blood Donation Day in the University campus on 4th January 2020. Blood Donation is one of the most significant contributions that a person can make towards the society. KLEF Pro-Vice Chancellor Dr.A.Rama Kumar, Registrar Prof. R.R.L. Kantam, Dean Students Affairs Dr.Habibulla Khan has inaugurated blood donation Camp. NSS volunteers 604 above units of blood have been contributed. In this event Dr.Hari KrianVege HOD, CSE, Dr. A. Srinadh HOD, Mechanical, Dr. Suman ECE, HOD, Associate Dean Dr. K. Ravindranath, NSS Programme Coordinator Mr.P.Srikanth Reddy, NSS Programme Officers Dr.P.Gopi Krishna, Dr.P.Yellamma, Mr.V.Nagaraju, CEA Coordinators Mr. P.Suresh, Indian Red Cross Society, Lions Club members and NSS volunteers participated.

No. of Volunteers Participated: 417

No. of faculty Participated: 26

**Event Photos**:














## Press Clippings:-

# రక్తదాన శిబిరానికి స్పందన

**తాడేపల్లి రూరల్:** కె.ఎల్.విశ్వవిద్యాలయంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఏ.రామకుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఆర్.లక్ష్మీకాంతం మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలతో సమానమన్నారు. స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ రక్తదాతలకు అభినందనలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ నిత్యం ప్రమాదాల వల్ల క్షతగాత్రులకు సరైన సమయంలో రక్తం అందక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకురావాలని ఆయన కోరారు. శిబిరంలో విజయవాడ ప్రభుత్వ వైద్యశాల, రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్ సిబ్బంది 604మంది నుంచి రక్తాన్ని సేకరించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రవీంద్రనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



**శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు**

సాక్షి Sun, 05 January 2020
https://epaper.sakshi.com/c/47687233

# కెఎల్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్**

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం వర్సిటీ జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని యూనివర్సిటీ ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ.రామ్‌కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఆర్.లక్ష్మీకాంతం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని పేర్కొన్నారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ రక్తదాతలకు అభినందనలు తెలుపుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కె.రవీంద్రనాథ్, వివిధ విభాగాల అధిపతులు ఈ శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. విజయవాడలోని ప్రభుత్వ వైద్యశాల, రెడ్‌క్రాస్, లయన్స్‌క్లబ్‌లకు రక్తాన్ని సేకరించుకొని తీసుకెళ్ళారు. మొత్తం 604మంది ఈ శిబిరంలో రక్తదానం చేశారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు రక్తదాతలకు బహుమతులు అందజేశారు.



**రక్తదానం చేస్తున్న విద్యార్థులు**

Sun, 05 January 2020
epaper.prajasakti.com/c/47660926

# కేఎల్‌యూలో మెగా రక్తదాన శిబిరం

వడ్డేశ్వరం (తాడేపల్లి), జనవరి 4: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో శనివారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కేఎల్‌యూ ప్రో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఏ రామకుమార్, రిజిస్ట్రారు డాక్టర్ లక్ష్మీకాంతం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని వ్యాఖ్యానించారు. స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రవీంద్రనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసుర్లు కో ఆర్డినేటర్లు రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించారు. విజయవాడ ప్రభుత్వ వైద్యశాల రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్‌లు రక్తాన్ని సేకరించారు. మొత్తం 604 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు బహుమతులు అందజేశారు.

ఆంధ్రజ్యోతి Sun, 05 January 2020
https://epaper.andhrajyothy.com/c/4763